# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL
REACHING NATIONS
SINCE 1969
1969 TO 2029

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 DECEMBER | No. 01


## THE HOLY BIBLE

Please memorize this portion

యెషయా 9:2-6

2. చీకటిలో నడుచు జనులు గొప్ప వెలుగును చూచుచున్నారు మరణచ్ఛాయగల దేశనివాసుల మీద వెలుగు ప్రకాశించును.

3. నీవు జనమును విస్తరింపజేయుచున్నావు వారి సంతోషమును వృద్ధిపరచుచున్నావు కోతకాలమున మనుష్యులు సంతోషించునట్లు దోపుడుసొమ్ము పంచుకొనువారు సంతోషించునట్లు వారు నీ సన్నిధిని సంతోషించుచున్నారు.

4. మిద్యానును దినమున జరిగినట్లు వాని బరువు కాడిని నీవు విరిచియున్నావు వాని మెడను కట్టుకఱ్ఱను వాని తోలువాని కొరడాలను విరిచియున్నావు.

5. యుద్ధపునందడిచేయు యోధులందరి జోళ్లును రక్తములో పొరలింపబడిన వస్త్రములును అగ్నిలో వేయబడి దహింపబడును.

6. ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.

### నిజమైన వెలుగు

# యేసుక్రీస్తు మీ చీకటిని తొలగించును!

THE TRUE LIGHT **JESUS CHRIST** WILL REMOVE YOUR DARKNESS!

సహోదరి. ఏంజెల్



మన ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రతిధ్వనించుపిలుపు విస్తరించిన కుటుంబమంతటికీ మెర్రీ క్రిస్మస్!

మన క్రిస్మస్‌ను సెలబ్రేట్ చేసుకోవాలా వద్దా అని అనేకులు చర్చించుచుందురు-యేసుక్రీస్తు డిసెంబర్ 25వ తేదీన నిజముగా జన్మించారా అని. ఏదిఏమైనా, అది మన ప్రాముఖ్యతయై ఉండకూడదు. కాదనలేని సత్యమేమనగా ఆయన జన్మించాడు- దేవుడు శిశువుగా ఈ లోకములోనికి వచ్చాడు, మన రక్షణకొరకై మరణించాడు. ఈ పరిస్థితికి యేసుక్రీస్తే కారణమని ప్రకటించుటకు ఈ కాలమును మనము సద్వినియోగము చేసుకుందాము.

క్రిస్మస్ అనగా షాపింగ్ చేయుటము, డెకరేషన్లు, శాంటాక్లాజ్, లేక పండుగ ఆహారములు కాదు. యేసుక్రీస్తు యొక్క పుట్టుక నిజ ఉద్దేశమును పంచుకోవడము మరియు తెలియజేయుట:

తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము **2** గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ **Please Subscribe and Share** ★

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## *from your dearly beloved brother...*





### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధించబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయ్యి ఉన్నది.

HON. EDITOR-IN-CHIEF
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

EX MANAGING EDITOR
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

GENERAL MANAGER
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

ADMINISTRATION
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

EDITORIAL BOARD
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

EDITOR, PUBLISHER & PRINTER
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858

E.MAIL
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

WEBSITES
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

YOUTUBE CHANNEL
Echo of His Call

> కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను, ఆయన స్త్రీయందు పుట్టి, ధర్మశాస్త్రము క్రింద జన్మించాడు. - గలతీ...4:4.

ప్రభువునందు ప్రియులారా,

దేవుని కృపతో, మనము ఈ సంవత్సరపు చివరి నెలలో ప్రవేశించాము. మనలను నిరంతరము కాపాడుచు, నడిపించుచు మరియు మా పరిచర్యలో బలపరచిన ప్రభువు దయాళుడు మరియు స్తుతులకు యోగ్యుడు.

మా సంఘ నాయకులు, ప్రతిధ్వనించుపిలుపు సిబ్బంది, నెహెమ్యా బైబిల్ కళాశాలలు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల సిబ్బంది మరియు ముద్రణాయంత్ర టీమ్ ప్రార్థనపూర్వకముగా మరియు ఎంతో శ్రద్ధతో రాబోయే సంవత్సరములో మా పరిచర్యలను విస్తరించుటకొరకు ప్రణాళికలను రచించుచున్నారు.



*Leaders of Youth Ministry in Main Church*

మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులలో అనేకులు శారీరక సవాళ్లను లేక ఇతర కష్టతరమైన పరిస్థితులను ఎదుర్కొనుచున్నారు. వారి నేపథ్యముల గురించి తెలుసుకోవడము అనేది అనేకసార్లు హృదయవిదారకమైన సంఘటన. అయినప్పటికి, మా ఉపాధ్యాయులు, లోతైన కనికరముతో మరియు సమర్పణతో, నిరంతరము బోధించుటకు, శిక్షణను ఇచ్చుటకు మరియు గొప్ప సమర్పణతో వారిపట్ల జాగ్రత్త తీసుకొనుచున్నారు. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాలలో 14.11.2025న తేదిన గంభీరముగా పిల్లల దినోత్సవమును జరుపుకున్నాము. ఈ సందర్భముగా, మా ప్రధాన సంఘ సభ్యురాలైన డాక్టర్ రేణుక మరియు ఎథిరాజ్ (చెన్నై) కళాశాలలోని విద్యార్థుల అకాడమిక్ డీన్ ఒక ప్రత్యేకమైన వర్తమానమును అందించారు.



*Speech by Sister Dr. Renuka on Children's Day at our St. Paul's Matriculation School*

Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

మా సంఘ పనివారు నిజమైన భక్తితో ప్రభువును నమ్మకముగా సేవించుచున్నారు. ప్రత్యేకముగా, మా స్త్రీల ప్రార్థన టీమ్, పురుషుల ప్రార్థన టీమ్, రాత్రి ప్రార్థన టీమ్, ఉపవాస ప్రార్థన టీమ్, సండేస్కూల్ టీచర్స్ టీమ్, యూట్యూబ్ పరిచర్య టీమ్, మరియు పరిపాలన సిబ్బంది ఆసక్తితో మన దేశములో ఉజ్జీవము రావాలని మరియు మా పరిచర్య నిరంతరము అభివృద్ధి చెందాలని ప్రార్థించుచున్నారు. ఈ ప్రార్థన పరిచర్యలో మాతో కలిసి ప్రార్థించుటకు మేము మిమ్ములను హృదయపూర్వకముగా ఆహ్వానిస్తున్నాము.



*Fasting Prayer team*

ఈ నెలయంతయు, సువార్త వినని వారిని సువార్త ద్వారా చేరుటకు మరియు వారిని దైవిక జీవితములోనికి సంపూర్ణముగా నడిపించుటకు మేము అనేక కార్యక్రమములను సంకల్పించాము. ఈ ప్రయత్నములలో మీ ఆసక్తికరమైన ప్రార్థనలను మేము ఎంతగానో కోరుకొనుచున్నాము.

మీ నమ్మకమైన ప్రార్థనలు, ప్రతి నెల ఆర్థిక సహాయము, మరియు 2025వ సంవత్సరమంతయు ఔదార్యముతో కూడిన ప్రత్యేక కానుకలను బట్టి మేము ఎంతగానో మీకు కృతజ్ఞత కలిగియున్నాము. పరిచర్యలో మీ భాగస్వామ్యము ఒక గొప్ప ఆశీర్వాదమైనది. మేము మీ నిరంతర ప్రార్థనలను మరియు రాబోవు దినములలో స్థిరమైన సహకారము విషయమై మేము మిమ్ములను ప్రోత్సహించుచున్నాము.

ఈ సంతోషకరమైన సమయమును మేము సెలబ్రేట్ చేసుకొనుచుండగా, మేము మీకు మెర్రి క్రిస్టమస్ మరియు ఆశీర్వదించబడిన నూతన సంవత్సర 2026! శుభములను తెలియజేయుచున్నాము.

మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై యుండునుగాక.

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్.**

E.mail : sam@echoofhiscall.org



1వ పేజి తరువాయి భాగము

అన్యజనులకు నిన్ను బయలుపరచుటకు వెలుగుగాను (అన్ని దేశములకు)... లూకా 2:32. యేసుక్రీస్తు తానే ఈ విధముగా ప్రకటించాడు:

నేను ఈ లోకములో ఉన్నప్పుడు లోకమునకు వెలుగునని. -యోహాను 9:5 కాబట్టి క్రిస్టమస్ అనునది ఈ గొప్ప వెలుగు యొక్క ఉత్సవము.

ఈ వెలుగును గురించి బైబిల్ ఏమని చెబుతుందో మనము చూద్దాము:


భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను, చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను, దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. - ఆదికాండము 1:2 ఆదియందు కూడ చీకటి భూమిని కమ్మియుండెను- అయినప్పటికీ దేవుని ఆత్మ దానిపైన అల్లాడుచుండెను, తాకకుండ మరియు కదలింపబడకుండ.

ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని చీకటి దాని గ్రహింపకుండెను. -(యోహాను 1:5)

## ఇతర అనువాదములు ఈ వచనమును చాలా చక్కగా తెలియచేశాయి!

చీకటి దానిని ఎప్పటికీ గ్రహింపలేదు (యన్ యల్ టి)

చీకటి దానిని గ్రహింపకుండెను(కె జె వి)



*Darkness that flees from the light*

చీకటి దానిని అర్థము చేసుకొనలేదు లేక దానిని అధిగమించలేదు.(ఎ యమ్ పి).

ఎక్కడైతే వెలుగు ప్రత్యక్షమవుతుందో అక్కడ చీకటి అదృశ్యమవుతుంది. రెండింటి మధ్య పోరాటము అనేది ఏమి లేదు- వెలుగు ఎప్పటికిని విజయము సాధిస్తుంది.

## 1. పాపము ద్వారా వెలుగు ప్రకాశించును!

దేవుని నుండి మానవజాతిని పాపము వేరుచేసినది. అందరు దేవుని మహిమను అనగా సృష్టించబడుటలో ఉన్న ఉద్దేశమును పొందలేకపోవు-చున్నారు. దేవునికి మరియు మానవునికి మధ్య ఉన్న సహవాసము ఏదేను తోటలో నిర్మూలించబడినది, దేవుడు మరియు మానవునికి మధ్య గొప్ప అగాధము సృష్టించబడినది.




## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుటానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org



*We need the light of God*

మన పాపములకు ఏ జంతుబలి నిజముగా ప్రాయశ్చిత్తము చేయలేదు. కేవలము దేవుని నిర్దోషమైన గొఱ్ఱెపిల్లయైన యేసుక్రీస్తు మాత్రమే మనలను దేవునితో సమాధానపరచగలడు.

దేవునితో మనలను తిరిగి ఐక్యపరచడానికి యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు-పాపముచేత పాడైపోయిన సంబంధమును బాగుచేయుడానికి. ఆయన అమూల్యమైన రక్తము ద్వారా, భయములేకుండ లేక వెనుకంజ వేయకుండ దేవుని యొద్దకు వచ్చు అవకాశమును మనము కలిగియున్నాము.

ఇహలోక వరద్యానాలు మరియు అబద్ధపు ఆలోచనల ద్వారా సాతాను అనేకుల మనస్సులకు గ్రుడ్డితనము కలుగజేసినది. ఈ ఆధ్యాత్మిక చీకటిని దాటడానికి, మనము దేవుని వెలుగును అవసరతగా కలిగియున్నాము. లోకము సాధారణము అను పిలుచు అనేక సంగతులను ప్రత్యక్షముగా దేవుని సత్యమునకు వ్యతిరేకముగా ఉన్నాయి.

ప్రభువు తన వెలుగును మన హృదయములలో ప్రకాశింపజేయునుగాక, మనకు మరియు ఆయనకు మధ్య నిలిచే దేనినైనా బయలుపరచునుగాక-అప్పుడు మనము పునరుద్ధరింపబడిన సహవాసమునందు నడువగలము.

## 2. వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది!

మనము చూచు ప్రతిచోట, చీకటిని చూస్తాము- యుద్ధములు, పేదరికము, చెడిపోయిన స్థితి, నేరము, ద్వేషము మరియు నైతిక విలువలు క్షీణించిపోవుట. యౌవనులు నిరాశలో ఉన్నారు, కొందరు వారి ప్రాణములనే తీసివేసుకొనుచున్నారు. సమాజము పాపమును ఘనపరచి నీతిని ఎగతాళిచేస్తుంది. లోకము ప్రతిరోజు చీకటి విషయములో అభివృద్ధి చెందుచున్న భావనను అది కలుగజేస్తుంది.

మా కాలములో, పరిస్థితులు వేరుగా ఉండేవి అని ప్రజలు తరచుగా చెప్పుచుండుటను మనము వింటున్నాము. విద్య, సాంకేతిక పరిజ్ఞానము మరియు తెలుసుకోవాలనే ఆసక్తి అనేక ద్వారములను తెరచింది-అయితే ఇవన్నియు దేవునినుండి కావు.

ఈ అంత్య దినములను గురించి బైబిల్ మనలను హెచ్చరిస్తుంది:

అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము. ఏలాగనగా మనుష్యులు స్వార్థప్రియులు ధనాపేక్షులు బింకములాడువారు అహంకారులు దూషకులు తలిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞతలేనివారు అపవిత్రులు అనురాగరహితులు అతిద్వేషులు అపవాదకులు అజితేంద్రియులు క్రూరులు సజ్జనద్వేషులు ద్రోహులు మూర్ఖులు గర్వాంధులు దేవునికంటె సుఖానుభవము నెక్కువగా ప్రేమించువారు, పైకి భక్తిగలవారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు. ఇట్టివారికి విముఖుడవై యుండుము. - 2 తిమోతి 3:1-5.



**The people living in darkness have seen a great light**

ఈ నైతిక క్షీణతను వివరించిన తరువాత, పౌలు అదనముగా తెలియజేసిన విషయము ఏమనగా ఇట్టివారికి విముఖుడవై యుండుము.

లోకము చీకటిగా పెరుగుచున్నప్పటికి, దేవుని మహిమార్థమై మీరు అధికముగా ప్రకాశించుచు ఉండాలి!

చీకటిలో కూర్చుండియున్న ప్రజలుగు గొప్ప వెలుగు చూచిరి. మరణ ప్రదేశములోను మరణచ్ఛాయలోను కూర్చుండియున్నవారికి వెలుగు ఉదయించెను. - మత్తయి 4:16. ఈ క్రిస్మస్ కాలములో, దేవుడు ప్రతి చీకటి ద్వారా ప్రకాశించాలి అని నేను ప్రార్థించుచున్నాను- ఈ లోకములో మాత్రమే కాదు, మన కుటుంబములలో, మన వ్యక్తిగత జీవితములలో మరియు మన పనిచేయు స్థలములలో కూడ. ఆయన మన లోకమునకు వెలుగని ప్రకటించబడినట్లు- మన గృహములలో, మన పిల్లలయందు, మన వివాహములలో, మన విద్యలో, మన ఆరోగ్యము మరియు మన ఆర్థిక విషయములందు.

వైద్యులు, బంధువులు, నాయకులు, లేక అధికారులచేత మనకు వ్యతిరేకముగా పలుకబడిన ప్రతి వ్యతిరేక పదము దేవుని వెలుగుచేత విరుగగొట్టబడునుగాక!

నూతన సంవత్సరములోనికి మనము అడుగు పెట్టబోవుచుండగా, యేసుక్రీస్తునందు స్పష్టత మరియు విశ్వాసముతో నడచుదుముగాక.

నా దీపము వెలిగించువాడవు నీవే
నా దేవుడైన యెహోవా చీకటిని నాకు వెలుగుగా చేయును. కీర్తన 18:28.

## 3. భయము ద్వారా కూడ వెలుగు ప్రకాశించును!

క్రీస్తు పుట్టుకను గురించిన సువర్తమానము గొఱ్ఱెలకాపరులకు ప్రకటించబడినప్పుడు, వారు భయపడ్డారు:

ప్రభువు దూత వారియొద్దకు వచ్చి నిలిచెను, ప్రభువు మహిమ వారిచుట్టు ప్రకాశించినందున, వారు మిక్కిలి భయపడిరి. అయితే ఆ దూత- భయపడకుడి, ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. - లూకా 2:9-10.

పరలోకపు వెలుగు రాత్రి చీకటి ద్వారా ప్రవేశించినప్పుడు వారి భయమును గురించి ఊహించుము!

గబ్రియేలు దేవదూత ప్రత్యక్షమైనప్పుడు మరియు కూడ భయపడినది:



*Do not be afraid, Mary...*

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)
ప్రార్థనా మనవులు

## డిశంబర్ 19 2025నుండి 2026 జనవరి 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✞ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

డిశంబర్ 19. మా అనువాదకులు, ఉపసంపాదకులు, కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములమీద ఆశీర్వాదములను బట్టి.

డిశంబర్ 20. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, యెహోవాయీరే బైబిల్ కళాశాల, వేదాంత కరస్పాండెన్స్ కోర్సు, ఇవన్నియు వార్షిదరేఖకు దిగువన ఉన్న వారి అక్కరలను తీర్చుచున్నందుకు.

డిశంబర్ 21. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు అదే విధముగా వారి కుటుంబములమీద దేవుని కృపను బట్టి.

డిశంబర్ 22. మా పలురకములైన పరిచర్యల ద్వారా సువార్త అందనివారికి సువార్తను అందించుటకు మాకు సహాయము చేయుచున్నందుకు.

డిశంబర్ 23. మా పరిచర్య పనివారి కుటుంబములమీద దేవుని సమృద్ధి ఆశీర్వాదములను బట్టి.

డిశంబర్ 24. మా పనివారి మరియు ఉద్యోగస్థుల కుటుంబములమీద దేవుని ఆశీర్వాదములు కుమ్మరింపబడినందున.

డిశంబర్ 25. మనలందరిని విడిపించుటకు వచ్చిన లోకరక్షకుడైన యేసుక్రీస్తు యొక్క జన్మను బట్టి దేవుని స్తుతించుము.

డిశంబర్ 26. ఈ సంవత్సరము మా క్రిస్మస్ కార్యక్రమములన్నిటిని ఆశీర్వ-దించినందుకు.

డిశంబర్ 27. మా సీనియర్ పాస్టర్ మరియు వారి కుటుంబమును సమస్తమైన కీడులనుండి దేవుడు కాపాడుచున్నందుకు.

డిశంబర్ 28. మా ప్రధాన సంఘము మరియు దాని శాఖలలో సంతేన్నాలునందు అనేకమంది పిల్లలను దేవుడు అనుగ్రహించుచున్నందుకు.

డిశంబర్ 29. దేవుని సేవకులందరిని ఈ సంవత్సరమంత దైవిక కాపుదలతో ఆశీర్వదించుచున్నందుకు.

డిశంబర్ 30. ఈ సంవత్సరమంతయు క్రైస్తవ సంస్థలు చక్కగా మరియు ఫలభరితముగా కొనసాగినందుకు.

డిశంబర్ 31. 2025వ సంవత్సరము యొక్క అక్కరలన్నిటిని దేవుడు ఆశ్చర్యకరీతిలో తీర్చినందుకు.

జనవరి 01. 2026వ నూతన సంవత్సరమంతయు ప్రపంచమంతట ఉన్న ప్రజలు మరియు చదువరులకు సమాధానమును తెలియజేయు-చున్నాము.

జనవరి 02. దేవుడు మా ప్రధాన మరియు శాఖ సంఘములను అనేకమంది విశ్వాసులతో ఆశీర్వదించినందుకు.

జనవరి 03. 2026వ సంవత్సరమునకుగాను మంచి వాగ్దానములతో విశ్వాసులను మరియు సంఘములను ఆశీర్వదించినందుకు.

## ✞ వీటి కొరకు ప్రార్థించుము.....

జనవరి 04. మా కన్నడ ఉప సంపాదకుడు రెవ. ఆర్. రామకృష్ణ మరియు అతని భార్యను ఇటీవల వారికి సంభవించిన అనారోగ్యము నుండి త్వరగా కోలుకొనునట్లు.

జనవరి 05. ప్రజల క్షేమము విషయములో దైవిక జ్ఞానము మరియు కార్యముతో ప్రపంచ నాయకులు నింపబడునట్లు.

జనవరి 06. మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు యెహోవాయీరే బైబిల్ కళాశాలలలో చదువుకొనుచున్న విద్యార్థుల దైవిక కాపుదల కొరకు.

జనవరి 07. మా సంస్థకై సరియైన మరియు దేవుని భయము కలిగిన ఉద్యోగులు నియమింపబడునట్లు.

జనవరి 08. దేవుని వాక్యమును క్రైస్తవులు పాటించుటకు మరియు క్రీస్తువంటి లక్షణములను కనపరచుటకు.

జనవరి 09. ఈ నెలలో మా అక్కరల విషయములో దేవుని సహాయముకొరకై.

జనవరి 10. మన పరిచర్య భాగస్వాములు మరియు వారి కార్యక్రమములలో రాష్ట్ర కో- ఆర్డినేటర్లు.

జనవరి 11. మా పరిచర్య యొక్క విస్తరణ మరియు సువార్త ప్రపంచవ్యాప్తముగా ప్రకటింపబడునట్లు.

జనవరి 12. పాస్టర్ యస్ శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులు బలమైన దేవుని హస్తము క్రింద 2026వ సంవత్సరములో ఉండునట్లు.

జనవరి 13. చెడు ప్రభావములనుండి అన్ని సంఘములు దైవిక కాపుదలను పొందునట్లు.

జనవరి 14. దేశాల మధ్య సమాధానము మరియు ఆర్థిక అభివృద్ధికొరకు.

జనవరి 15. ప్రపంచవ్యాప్తముగా అన్ని క్రైస్తవ విద్యా సంస్థలు మంచి పేరును కలిగి కొనసాగులాగున.

జనవరి 16. ప్రభుత్వముతో అన్ని సంఘములు మరియు క్రైస్తవ సంస్థలు చట్టపరముగా రిజిస్టర్ చేయించుకొనునట్లు.

జనవరి 17. మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, గ్రేట్ కమీషన్ భాగ-స్వాములు, మరియు వారి కుటుంబములమీద దేవుని ఆశీర్వాద-ముల కొరకు.

జనవరి 18. 2026వ సంవత్సరములో ప్రపంచవ్యాప్తముగా మంచి ఆరోగ్యము, సమాధానము మరియు అభివృద్ధికొరకు.

4వ పేజీ తరువాయి భాగము

మరియు ఆ మాటకు బహుగా తొందరపడి... అయితే దూత ఆమెతో ఈ విధముగా సెలవిచ్చినది మరియా, భయపడకుము... లూకా 1:29-30.

భయము అనేది నిజము-అయితే యేసుక్రీస్తు వెలుగు ప్రకాశించినప్పుడు, భయము ఖచ్చితముగా పారిపోవాలి.

మనము దేవుని దృష్టిలో అమూల్యమైనవారము. మన భయములను మరియు స్పందనను మరియవలె అప్పగిద్దాము:

ఇదిగో ప్రభువు దాసురాలను, నీ మాట చొప్పున నాకు జరుగునుగాక.... (లూకా 1:38).

మనము దేవుని అధికారమునకు అప్పగించుకొన్నప్పుడు, ఆయన పలికిన ప్రతి వాగ్దానము నెరవేరును.



*When we surrender to God's authority, every promise will come to pass*

భయపడవద్దు-సైన్యములకు అధిపతియగు యెహోవా మీ ముందు వెళ్లును. ఆయన మీ తరపున యుద్ధము చేయును.

యేసుక్రీస్తును గట్టిగా పట్టుకొనుము-ఆయన నీకు చాలినంతవాడు. యేసును ప్రయత్నించుము!

## 4. మన మరుసటి అడుగును చూపించుటకు వెలుగు ప్రకాశించును!

మనము భవిష్యత్తును గురించి భయపడవలసిన అవసరములేదు, ప్రభువు మనలను నడిపించు వెలుగైయున్నాడు.

నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునైయున్నది- కీర్తనలు 119:105.

దేవుడు ఒక్కసారే పూర్తి త్రోవనంతటిని బయలుపరచడు-అయితే ఆయన ఎల్లప్పుడు మరుసటి అడుగును చూపించును. ఒక్కొక్క అడుగు!



***God doesn't reveal the entire road at once - but He always shows the next step***

జీవితము తికమకగా అనిపించినప్పటికి, ప్రతిది చీకటిగా కనిపిస్తున్నప్పటికి, మరియు నేనే ఎందుకు, ప్రభువా? అని మనలను మనమే అడుగుచున్నప్పుడు - దావీదు మాటలను జ్ఞాపకము చేసుకొనుము:

నా దీపము వెలిగించువాడవు నీవే

నా దేవుడైన యెహోవా చీకటిని నాకు వెలుగుగా చేయును. - కీర్తన 18:28.

మనము నూతన సంవత్సరములోనికి అడుగు పెట్టుచుండగా, మీ కుటుంబము, పరిచర్య, మరియు జీవితమునకు కావలసిన దేవుని నడిపింపు కొరకు వెదకుము.

ఆయనను అడుగుము- ఆయన మాత్రమే భవిష్యత్తును తన చేతిలో కలిగియున్నాడు.

యెషయాలో, దేవుడు సవాలు చేయుచున్నాడు!

ఆదిలో నున్న జనమును నియమించినది మొదలుకొని నేను తెలియజేయుచు వచ్చినట్లు తెలియజేయగలవాడెవడు? అట్టివాడెక్కడైన నుండినయెడల నాకు తెలియజెప్పవలెను ఆ సంగతి నాకు ప్రచురింపవలెను అట్టివారు భవిష్యద్విషయములను రాబోవు సంగతులను తెలియజెప్పువారై యుండవలెను. యెషయా 44:7.

ప్రియమైన స్నేహితులారా, 2026వ సంవత్సరములోనికి ప్రవేశించకమునుపు, తన వెలుగును ప్రకాశింపజేయునట్లు మరియు మన జీవితములు, మన పిల్లలు మరియు మన ఉద్దేశము కొరకు తన ప్రణాళికలను బయలుపరచునట్లు దేవుడిని అడుగుము. మనముందు ఏమున్నదో ఆయన మనకు నమ్మకముగా చూపించును.

## 5. మనలను కాపాడుటకు మరియు రక్షించుటకు వెలుగు ప్రకాశించును!

నా శత్రువా, నామీద అతిశయింపవద్దు, నేను క్రిందపడినను, తిరిగి లేతును, నేను అంధకారమందు కూర్చున్నను యెహోవా నాకు వెలుగుగా నుండును. మీకా 7:8.

ఎంతటి శక్తివంతమైన వాగ్దానము? మనము అవమానమునందు, నిరుత్సాహమునందు, లేక నిరాశయందు కూర్చున్నప్పుడు, మనము తిరిగి లేస్తాము, ప్రభువు మన వెలుగైయున్నాడు.

2025వ సంవత్సరము ఒకవేళ మీ ఉత్తమ సంవత్సరముగా ఉండకపోయి ఉండవచ్చును- అయితే జ్ఞాపకముంచుకొనుము, దేవుని సహాయముతో, మీరు తిరిగి లేవగలరు. మీరు పోగొట్టుకొనినది, దేవుడు తిరిగి ఇవ్వగలడు- మీరు ఆయనకు నమ్మకముగా నిలిచినట్లయితే.

తరువాయి భాగము 9వ పేజీలో

ECHO OF HIS CALL
REACHING NATIONS
SINCE 1969
1969 TO 2029
NEHEMIAH BIBLE COLLEGES,
Rush for admission!
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
Diploma in Theology & Bachelor of Theology
Medium : Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 56 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

1. ప్రార్థన కార్యక్రమము - 24 గంటలు
2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు, తమిళ్ మరియు హిందీ
3. ప్రతిధ్వనించు పిలుపు - మాస పత్రికలు
   ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హిందీ, కన్నడ, మరాఠీ, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిస్తల మరియు ఆఫ్రికన్
4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్)
5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు - ఇంగ్లీషు మరియు తమిళము
6. Branch Churches: Santhoshapuram, Balaji Nagar & Velachery
7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్)
8. శిక్షణ కార్యక్రమములు
9. క్రూసేడులు
10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట
11. సువార్త ముద్రణా యంత్రము - ప్రచురణలు
12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల - గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల
13. సండేస్కూల్స్ (చేపక్) : ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు
(వేలచెరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) : ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు
14. తెల్లవారుజామున కార్యక్రమము : ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు
15. ప్రారంభ ప్రార్థన : ఆదివారము ఉదయము 8 గంటలకు
16. తమిళ్ కార్యక్రమము : ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు
17. యౌవనుల మీటింగ్ : ఆదివారము ఉదయము 11 గంటలకు
18. సహవాస భోజనము : ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు
19. హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 4 గంటలకు
20. తెలుగు కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 5 గంటలకు
21. ఇంగ్లీషు మరియు హిందీ కార్యక్రమము : ఆదివారము సాయంకాలము 6 గంటలకు
22. అభిప్రాయ సమయము : ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు
23. స్త్రీల ప్రార్థన : బుధవారము సాయంకాలము 5:30 గంటలకు
24. పురుషుల ప్రార్థన : శుక్రవారము సాయంకాలము 7 గంటలకు
25. శిష్యత్వపు సమావేశము : శనివారము సాయంకాలము 6 గంటలకు
26. గృహ కూడికలు : మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం.
27. ప్రత్యేక ప్రభువు బల్ల : ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం.
28. పరిచారకుల పున:సమీక్ష సమావేశము : మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు
29. తలిదండ్రుల ప్రార్థన : మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు
30. రాత్రి ప్రార్థన : రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు
31. ఉపవాస ప్రార్థన : మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు
32. ప్రభువు బల్ల : రెండవ ఆదివారపు కార్యక్రమములు
33. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన : ప్రతిరోజు రాత్రి 10 గంటలకు
34. ఉద్యోగస్థుల ధ్యానము : ప్రతిరోజు ఉదయము 9 గంటలకు
35. కార్యాలయము : ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకోనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## మహిమగల దేవుడు!

రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి. ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి. – మత్తయి 10:8.

నా తొలి దినములనుండి, దేవుడు నా పరిచర్య జీవితములో గొప్ప అద్భుతములు మరియు ఆశ్చర్యకార్యములను జరిగించాడు. నా హద్దులకు మించి, అత్యవసర సమయములలో నాకు సహాయము చేయుటకు దేవుడు తన పరిశుద్ధ దూతలను పంపించాడు. అనేక సందర్భములలో, నేను ప్రార్థించిన ప్రతిసారి దేవుని శక్తి నా మీద కుమ్మరింపబడుట అను విషయమునకు నేను సాక్షిగా ఉన్నాను.

1993వ సంవత్సర కాలమున, ఒకరు నాకు ఫోన్ చేశారు, ఆమె శ్రీమతి రోజ్ మేరి, మద్రాసు (చెన్నై) పట్టణమునుండి 35 కిలోమీటర్ల దూరములో ఆమె నివసించుచుండెను. ఈ విధముగా నాతో చెప్పినది-అనేక సంవత్సరములనుండి అపవిత్రాత్మ దాడిచేసి నాలో నివసించటము ద్వారా బాధపడుచున్నాను. దీనివలన ఆమె సక్కగా తినుటకు మరియు నిద్రించుటకు ఇబ్బందిపడుచుండెను. మీ ప్రాణములను తీసికొనివెళ్తానని చెప్పుచు కుటుంబ సభ్యులను బెదరించు అలవాటును కలిగియుండెను. ఆమెకూడ అనేకసార్లు ఆత్మహత్య చేసుకొనుటకు ప్రయత్నించియుండెను. ఆమెను స్వాధీనములో ఉంచుటకు, ఆమె చేతులు మరియు కాళ్లను కట్టివేసి ప్రత్యేక గదిలో వేసియుంచారు.

నేను ఆమె విడుదల కొరకై ప్రార్థించుటకు ఆమె కుటుంబ సభ్యులచేత పిలువబడినప్పుడు, నేను కొంతసమయము ప్రార్థనలో గడిపి, ఆత్మసంబంధమైన సిద్ధపాటును కలిగి ఆ కుటుంబము నివసించుచున్న స్థలమునకు వెళ్లాను. నా ఇంటినుండి నేను బయలుదేరిన సమయమునుండి, దయ్యమునుండి కొంత వ్యతిరేకత ఎదురు అవుచున్నట్లు నేను భావించాను. నేను ఆ స్థలమునకు వెళ్లకమునుపే సాతానుచేత మానసికముగా మరియు శారీరకముగా దాడికి గురిచేయబడ్డాను.

ఆమె ఇంటిలోనికి నేను ప్రవేశించిన వెంటనే, ఆమె బంధకములు విప్పి స్వతంత్ర్యముగా ఉండునట్లు చేయుమని నేను ఆమె కుటుంబ సభ్యులను అడిగాను. ఆమె విడిపింపబడిన వెంటనే, ఆమె ఇక్కడికి అక్కడికి పరుగెత్తడము ప్రారంభము చేసినది మరియు చెడు భాష మాట్లాడుట ప్రారంభించి నా నుండి తప్పించుకొనుటకు కోరుకొనెను. నేను ప్రభువైన యేసుక్రీస్తుయందు నూతన విశ్వాసిని అయినప్పటికీ, ప్రభువు నాకు ప్రత్యేకమైన ధైర్యము మరియు బలమును దయ్యము పట్టిన ఆ స్త్రీని ఎదుర్కొనుటకు అనుగ్రహించాడు.

ప్రభువైన యేసుక్రీస్తుమీద నా పూర్ణహృదయముతో విశ్వసించి, నేను నానోరు తెరచి ఆ స్త్రీలోనుండి అపవిత్రాత్మను వెళ్లిపొమ్మని ఆజ్ఞాపించాను. వెంటనే, ఆ స్త్రీ యొక్క కార్యములు అమర్యాదగా మారిపోయాయి మరియు ఆమె క్రిందికి మరియు పైకి ఎగురుచు పైకప్పు దూలమును పట్టుకొని తన కాళ్లతో ఇతరులమీద దాడిచేయుటకు ప్రయత్నించినది. ఎవరు ఆమెను స్వాధీనములోనికి తీసుకొనిరాలేకపోయారు. నా చుట్టు నిలిచి ఉన్న ప్రజలు దిగ్భ్రాంతికి గురియై నావైపు చూచుచుండిరి. అయితే నేను నాయందు ప్రభువైన యేసుక్రీస్తు శక్తిని అనుభవించుటకు సామర్థ్యత కలిగియుంటిని మరియు దేవుడు ఖచ్చితముగా జోక్యము చేసుకుంటాడు అనే ధైర్యముతో ఉంటిని.



తుదకు, నేను మరల నా నోటిని తెరచి ఈ స్త్రీని ఎంతమాత్రము బాధించుటకు నీకు అధికారము లేదు దయ్యమా అని దయ్యమునకు ఆజ్ఞాపించాను. నజరేయుడైన యేసుక్రీస్తు నామములో, ఇప్పుడే ఈ స్త్రీనుండి బయటకు పొమ్మని నేను నీకు ఆజ్ఞాపించుచున్నాను. నీ నోటిని మూసుకొని ఆమెలోనుండి ఇప్పుడే బయటకు రమ్మని యేసుక్రీస్తు నామములో నీకు ఆజ్ఞాపించుచున్నాను.

వెంటనే, ఆమె కేకలువేయుటను నిలిపివేసి మరియు చనిపోయిన వ్యక్తివలె నేలను పడెను. తరువాత నేను ఆమె తలమీద నా చేతులు చాపి ప్రభువు ఆమెకు నూతన జీవమును అనుగ్రహించుమని ప్రార్థించాను. వెంటనే, ఆమె తన మనస్సాక్షిని తిరిగి పొందుకొని ప్రతి ఒక్కరిని ఆశ్చర్యముగా చూచుచుండెను. ఆ సమయమునుండి ఆమె దయ్యపు సంకెళ్లనుండి పూర్తిగా విడుదలపొంది సాధారణ క్రైస్తవ జీవితము జీవించుటకు ప్రారంభించెను.

ప్రియమైన చదువరులారా, అదే యేసుక్రీస్తు ఇప్పటికిని సజీవముగా ఉన్నాడు మరియు నీ కొరకు మరియు నా కొరకు అందుబాటులో ఉన్నాడు. ఆయన మీ జీవితములో ఏ గొప్ప కార్యమునైనా చేయగలడు. ఆయనను అంగీకరించుము, మీ పాపములను ఒప్పుకొనుము మరియు ఆయనను అనుసరించుము. సూచక్రియలు మరియు అద్భుతములచేత తన మాటలను స్థిరపరచుటకు నన్ను ప్రపంచములోని అనేక భాగములకు తీసుకొనివెళ్లెను. ఆయన నిన్ను ఎంతగానో ప్రేమించుచున్నాడు. ఆయనకు నీవు కావాలి.

నా స్నేహితుడా, దేవుడు నిన్ను ఆశీర్వదించునుగాక.



*************

6వ పేజి తరువాయి భాగము...



*The cloud brought darkness to one side and light to the other side*

ఇశ్రాయేలీయులు ఎఱ్ఱసముద్రము ముందు నిలిచినప్పుడు- రెండు వైపుల కొండలు మరియు వెనుక ఫరో సైన్యము- వారిని కాపాడుటకు దేవుని సన్నిధి ముందుకు సాగినది:

అప్పుడు ఇశ్రాయేలీయుల యెదుట సమూహ-మునకు ముందుగా నడిచిన దేవదూత వారి వెనుకకుపోయి వారిని వెంబడించెను, ఆ మేఘస్తంభము వారి యెదుటనుండి పోయి వారి వెనుక నిలిచెను... అది ఐగుప్తీయుల సేనకు ఇశ్రాయేలీయుల సేనకు నడుమ ప్రవేశించెను, అది మేఘము గనుక వారికి చీకటి కలిగెను గాని, రాత్రి అది వీరికి వెలుగిచ్చెను గనుక ఆ రాత్రి అంతయు ఐగుప్తీయుల సేన ఇశ్రాయేలీయులను సమీపింపలేదు. నిర్గమకాండము 14:19-20

దేవుడు తన ప్రజలు మరియు వారి శత్రువుల మధ్య నిలిచాడు- వెలుగు మరియు కాపుదలను అగ్నిస్తంభము ద్వారా తీసుకొనివచ్చాడు.

తన ప్రజలు క్షేమముగా ఉండేంతవరకు, రాత్రియంతయు ప్రకాశించుటచేత ఫరోసైన్యమునుండి వారిని దేవుడు కాపాడుచు మరియు రక్షించుచు ఉండెను.

ప్రియమైన సహోదర మరియు సహోదరీ-మణులారా, ప్రభువు మీ ముందర నడుచుచున్నాడు, ఆయన మీ వంకర మార్గములను సరాళము చేయును, ఆయన నీ వెనుక నడువవలసియున్నట్లయితే ఆయన నడుస్తాడు.



*The father lifted his son onto his shoulders and carried him to safety*

ఈ సత్యమును చక్కనైనా యూదులకు సంబంధించిన కథ తెలియజేస్తుంది:

ఒక తండ్రి మరియు అతని యౌవన కుమారుడు ఒంటరి మార్గములో నడుచుచుండిరి. దొంగ వారికి ముందు ప్రత్యక్షమైనప్పుడు, తండ్రి తన కుమారుడిని కాపాడుటకు తన వెనుకకు లాక్కున్నాడు. తరువాత, వెనుకనుండి అడవి జంతువు సమీపించుచున్నప్పుడు, తండ్రి తన కుమారుడిని ముందుకు తీసుకున్నాడు. రెండు దిక్కులనుండి అపాయము వచ్చినప్పుడు, తండ్రి తన కుమారుడిని తన భుజములపైకి ఎత్తుకున్నాడు మరియు క్షేమముగా అతనిని మోసికొనిపోయాడు.

అదేవిధముగా, మన పరలోకపు తండ్రి మనలను కాపాడును. మన ముందు ఎప్పుడు వెళ్లాలో, వెనుక ఎప్పుడు ఉండాలో మరియు ఎప్పుడు మనలను మోసికొనిపోవాలో ఆయనకు తెలుసును.

మీ యుద్ధములలో ఆయననే పోరాడనియ్యుము!



*He calls us to be light-bearers in this dark world*

## ముగింపు!

మనము వెలుగుగా ఉండునట్లు వెలుగు ప్రకాశించును గాక

దేవుడు మన వెలుగైయున్నాడు-అయితే ఈ చీకటి ప్రపంచములో వెలుగును ప్రకాశింపజేయువారుగా ఉండుటకు మనలను ఆయన పిలిచాడు.

చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగు-లోనికి మిమ్మును పిలిచిన దేవుడు. 1 పేతురు 2:9. మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారియెదుట మీ వెలుగును ప్రకాశింపనియ్యుడి. - మత్తయి 5:16.

మన జీవితములు దేవుని మంచితనము మరియు సత్యమును ప్రతిబింబింపజేయును గాక. మీ మాటలకంటే మీ క్రియలు ఎక్కువగా మాట్లాడనిమ్ము. మీ దయ, క్రియలు మరియు యథార్థత ద్వారా ఇతరులు క్రీస్తును మీలో చూడనిమ్ము.

నా ప్రియమైన స్నేహితులారా, 2026 ఏమి కలిగియున్నదో మీరు ఎరుగరు- అయితే మీరు దానిని తన స్వాధీనములో ఉంచుకొన్న వానియందు విశ్వాస-ముంచగలరు.

భయపడవద్దు, మీ జీవితములోని ప్రతి విషయమునందు దేవుని వెలుగు ప్రకాశింపనిమ్ము.

రేపటిని గురించి చింతింపవద్దు!

...రేపటిదినము దాని సంగతులనుగూర్చి చింతించును... మత్తయి 6:34

మీ భారములు ఈ రోజు ఏమైనా యుండ-వచ్చును, లోకమునకు వెలుగైన యేసు ప్రతి భయము మరియు అనిశ్చిత ద్వారా ప్రకాశించును అని జ్ఞాపకముంచుము.

మీ చీకటికంటే ఆయన వెలుగు చాలా బలమైనది, మీ ఇబ్బందులకన్న ఆయన సమాధానము గొప్పది మరియు ఎటువంటి వ్యతిరేకత కన్న ఆయన శక్తి గొప్పది.

నీయొద్ద జీవపు ఊట కలదు

నీ వెలుగును పొందియే మేము వెలుగు చూచుచున్నాము. - కీర్తన 36:9

***********

### గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**
**దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము**

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | |
|---|---|
| Branch | : **Triplicane, Chennai-5** |
| Name | : **S. Sam Selva Raj** |
| A/C No. | : **1023 2934 679** |
| IFSC | : **SBIN 00 00 249** |
| SWIFT CODE | : **SBI NIN BB 455** |

### 2. Bank : ICICI Bank

| | |
|---|---|
| Branch | : **Anna Salai, Chennai-6** |
| Name | : **Echo of His Call** |
| A/C No. | : **6038 0502 2319** |
| IFSC | : **ICIC 000 6038** |

### 3. Bank : State Bank of India

**(This Account is for Tax Exemption for Indians only )**

| | |
|---|---|
| Branch | : **Triplicane, Chennai-5** |
| Name | : **Echo of His Call Educational Trust** |
| A/C No. | : **1023 2923 805** |
| IFSC | : **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**
*****
E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-        జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
**ECHO OF HIS CALL**
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
on 6th DECEMBER , 2025
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

GOD BLESS YOU!

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**